Tuesday, September 03, 2013
3:06 PM

# గ్రామపంచాయతీ అధికారాలు, విధులు

జి.సత్యవాణి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రేడ్-1

# గ్రామపంచాయతీ స్వరూప స్వభావాలు

- శాశ్వతత్వం, చట్టబద్ధత
- ప్రత్యేక సీలు
- కాంట్రాక్టులు
- కోర్టులో దావాలు వేయటం, ఎదుర్కోవటం
- బైలాల తయారీ

# గ్రామపంచాయతీ అధికారాలు

- నిధుల సమీకరణ
  - ➢ పన్నులు, రుసుములు విధింపు, వసూలు

    (సెక్షన్- 60(ii, iii ) 61, 63, 71, 122)
  - ➢ ఆదాయాన్నిచ్చే ఆస్తుల ద్వారా (వేలం పాటలు, లీజులు)
  - ➢ విరాళాల ద్వారా (సెక్షన్-51)
  - ➢ ఋణాలు ద్వారా (జి.ఒ. 136, ది. 24.04.2003)
  - ➢ అపరాధ రుసుములు (సెక్షన్-137)

## కొనసాగింపు...

- ఆరోగ్య పరిరక్షణ
  - ➢ లైసెన్సు లేని కుక్కలను, పందులను నిర్మూలించటం (సెక్షన్-92)
  - ➢ పబ్లిక్ రోడ్లపై మురికినీరు ప్రవహించకుండా నిషేధం (సెక్షన్-93)
  - ➢ పారిశుద్ధ్యం మెరుగుపరచటం (సెక్షన్-94)
  - ➢ కబేళాలకు స్థలం ఏర్పాటు చేయటం (సెక్షన్-117)
  - ➢ జంతువధ పైన నియంత్రణ, లైసెన్సులివ్వటం (సెక్షన్-118)
  - ➢ కాంట్రాక్టుపై పారిశుద్ధ్య పనివారి నియామకం (జి.ఒ. 551, ది. 27.03.1999)

## కొనసాగింపు...

- పబ్లిక్ రోడ్ల నిర్వహణ, రక్షణ
  - పబ్లిక్ రోడ్ల సమీపంలో (20మీ॥ లోపల) రాళ్ళ త్రవ్వకంపై నిషేధం (సెక్షన్-95)
  - పబ్లిక్ రోడ్లపై కల్పించే ఆటంకాలపై నిషేధం (సెక్షన్-96)
  - తలుపులు, కిటికీలు రోడ్డు వైపుకు తెరుచుకొనేటట్లు నిర్మించడంపై నిషేధం (సెక్షన్-97)
  - రోడ్లపైన ఆక్రమణల తొలగింపు (సెక్షన్-98)
  - మురుగు కాలువలు, జలదారులపై భవన నిర్మాణంపై నిషేధం (సెక్షన్-100)
  - పబ్లిక్ రోడ్లపై గోతులు త్రవ్వటపై నిషేధం (సెక్షన్-101)
  - అనుమతి లేకుండా రోడ్లపై చెట్లు నరుకుట లేదా నాటుటపై నిషేధం (సెక్షన్-102)
  - పబ్లిక్ రోడ్లపై క్రయ విక్రయాలపై నిషేధం లేదా లైసెన్సులివ్వటం (సెక్షన్-111)

## కొనసాగింపు...

- కేటాయింపులు, అనుమతులు
  - పబ్లిక్ మార్కెట్లకు, బండ్లస్టాండ్లకు స్థలాన్ని కేటాయించటం (సెక్షన్-104)
  - ప్రైవేట్ మార్కెట్లకు, బండ్లస్టాండ్లకు షరతులతో కూడిన అనుమతి (సెక్షన్-104, 105, 115, 116)
  - భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతి (సెక్షన్-121)
  - యంత్రాల స్థాపన (సెక్షన్-122)

## కొనసాగింపు...

- ఉమ్మడి/ సంయుక్త కమిటీల ఏర్పాటు
  - ఉమ్మడి వైద్యశాలలు, శిశు సంక్షేమ కేంద్రాల స్థాపన (సెక్షన్-47)
  - గ్రామపంచాయతీ, మండల పరిషత్‌ల భాగస్వామ్యముతో కమిటీ ఏర్పాటు (సెక్షన్-42, 175, 176)
  - ఫెర్రీల నిర్వహణకు సంయుక్త కమిటీ ఏర్పాటు (సెక్షన్-57)

## కొనసాగింపు...

- తనిఖీ అధికారము
  - ప్రైవేటు మార్కెట్ల తనిఖీ (సెక్షన్-105, 106)
  - ముందుగా నోటీసు యిచ్చి ఏదైనా యిల్లు, భవనము లేదా భూమి (సెక్షన్-132(1))
  - దుకాణాలలో తూనికలు, కొలతలు మరియు సరుకుల నాణ్యత (సెక్షన్-133)
  - నిర్మాణములోనున్న భవనాలు, లే అవుట్లు
  - గ్రామపంచాయతీ పరిధిలో జరుగుచున్న పనులు

## కొనసాగింపు...

- యితర అధికారములు
  - ➢ న్యూసెన్సు తొలగింపు (సెక్షన్-122)
  - ➢ కోర్టు వివాదాల విషయమై అడ్వకేటు నియామకం (జి.ఒ.189, ది. 06.06.2000)
  - ➢ చట్టపరమైన చర్యలకు పోలీసు సహకారం (సెక్షన్-139)
  - ➢ వీధులకు పేర్లు పెట్టుట, యిళ్ళకు నంబర్లు వేయుట
  - ➢ గ్రామ అభివృద్ధి అధికారి నుండి సమాచారము తెప్పించుకొనుట

# గ్రామపంచాయతీ విధులు

- తప్పనిసరిగా నిర్వర్తించవలసిన విధులు (సెక్షన్-45)
  - గ్రామపంచాయతీ స్థాయిలో ప్రణాళికల రూపకల్పన
  - గ్రామపంచాయతీ స్థాయిలో వనరుల సమీకరణ
  - గ్రామపంచాయతీ ఆధీనములో వున్న అన్ని భవనములు, రోడ్లు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణము, నిర్వహణ
  - పబ్లిక్ స్థలములలోను, వీధులలోను దీపముల ఏర్పాటు
  - వర్షపునీరు, మురుగునీరు పోవుటకు కాలువల నిర్మాణము, నిర్వహణ
  - వీధులను, పాడుబడ్డ బావులను, అపరిశుభ్రమైన కుంటలను శుభ్రపరచుట, చెత్తా చెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించుట, మడుగులను, పల్లాలను పూడ్చించుట
  - సామూహిక మరుగుదొడ్ల నిర్మాణము, పబ్లిక్, ప్రైవేట్ మరుగుదొడ్ల శుభ్రం చేయించుట

## కొనసాగింపు...

- దహన, ఖనన వాటికల ఏర్పాటు, అనాధ మానవ, జంతు కళేబరముల సంస్కారము
- అంటు వ్యాధులు రాకుండా చూడడం, వచ్చిన వ్యాధులకు చికిత్స చేయించడం
- బావులు, కుంటలు లేదా చెరువులు త్రవ్వకం మరియు నిర్వహణ
- త్రాగునీటికి, దైనందిన కార్యక్రమాలకు విడివిడిగా నీటివనరుల నిర్మాణము, నిర్వహణ
- ఎరువు వనరుల సంరక్షణ, కంపోస్టు తయారీ
- జనన, మరణములను రిజిష్టరు చేయుట
- బందెల దొడ్ల స్థాపన మరియు నిర్వహణ
- వివాహముల రిజిస్ట్రేషను
- చట్టము లేదా ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా తప్పనిసరిగా నిర్వహించవలసిన ఇతర విషయాలు

## కొనసాగింపు...

- ఐచ్ఛికంగా నిర్వర్తించవలసిన విధులు (సెక్షన్-46)
  - ప్రయాణీకుల కొరకు ధర్మశాలలు, సత్రములు, విశ్రాంతి గృహముల నిర్మాణము, నిర్వహణ
  - రోడ్ల ప్రక్కన, పబ్లిక్ స్థలాలలోను చెట్లను నాటి వాటిని పరిరక్షించుట
  - ఫ్రీ ప్రైమరీ, ప్రాధమిక, సాంఘీక మరియు ఆరోగ్య విద్య పెంపొందించుట
  - కుటీర పరిశ్రమలు, వ్యాపారములను అభివృద్ధి చేయుట
  - వైద్యశాలల స్థాపన, నిర్వహణ
  - ఆట స్థలములు, వ్యాయామ శాలల స్థాపన, నిర్వహణ
  - ఉద్యానవనముల ఏర్పాటు, నిర్వహణ
  - గ్రంథాలయములు, పఠన మందిరాల స్థాపన, నిర్వహణ
  - వికలాంగులకు, వ్యాధిగ్రస్తులకు, నిరాధారులకు సహాయము

## కొనసాగింపు...

- మేలిరకపు విత్తనాలు, క్రిమి సంహారక మందుల ఉత్పత్తి, పంపిణీ మరియు మేలిరకపు విత్తనాలు, వ్యవసాయక పనిముట్ల స్టోరుల స్థాపన
- ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటు, మేలిరకపు వ్యవసాయ పద్ధతుల ప్రచారం
- ఉమ్మడి సహకార వ్యవసాయమును వ్యవస్థీకరించుట మరియు గ్రామీణ గృహ నిర్మాణానికి కావలసిన సామాగ్రి తయారీకై సహకార సంఘాల ఏర్పాటు
- గిడ్డంగులు, ధాన్యాగారాల స్థాపన, నిర్వహణ
- పశువుల కొట్టముల స్థాపన, నిర్వహణ
- గ్రామ నివేశ్న స్థలముల విస్తరణ
- పశు సమృద్ధికి, వైద్య సహాయమునకు ఏర్పాటు
- సంతలు, జాతరలు, ఉత్సవముల నియంత్రణ
- సామాజికాభివృద్ధి పనుల కొరకు స్వచ్ఛంద సేవల ఏర్పాటు

## కొనసాగింపు...

- ప్రసూతి, శిశు సంక్షేమ కేంద్రాల స్థాపన, నిర్వహణ
- పహారా మరియు రక్షణ ఏర్పాట్లు
- కరువు లేక విపత్తుల సమయములో సహాయ ఏర్పాట్లు
- నిరుద్యోగమునకు సంబంధించిన గణాంకాల తయారీ
- కమతాల ఏకీకరణ, భూసార పరిరక్షణతో సహా భూ సంస్కరణ చర్యల అమలు
- విభిన్న కుల, మత, వర్గాల మధ్య సాంఘీక సామరస్యము పెంపొందించుట
- అస్పృశ్యతా నివారణ
- అవినీతి నిర్మూలన
- మత్తు పానీయాల వినియోగం, జూదం నిషేధము
- గ్రామ ప్రజల నైతిక, సాంఘీక, భౌతిక సంక్షేమమును పెంపొందించుట ఇతర చర్యలు

# గ్రామపంచాయతీ అత్యవసర అధికారాలు

- ప్రకృతి ప్రమాదములు సంభవించినప్పుడు
- ప్రభుత్వ గ్రాంట్లకు కాలం చెల్లిపోవునపుడు
- అంటువ్యాధులు ప్రబలినపుడు
- నీటి ఎద్దడి
- ఇతర ప్రజోపయోగ కార్యక్రమాలు

# గ్రామపంచాయతీ కార్యాచరణ కమిటీలు

- సెక్షన్-40, జి.ఒ.యం.యస్.నెం. 174, ది.04.06.2003
  - సహజ వనరుల నిర్వహణ కమిటీ (వ్యవసాయం, ఉద్యానవనాల పెంపకం, పశు పోషణ, మత్స్య సంపద, నీటి సంరక్షణతో సహా)
  - మానవ వనరుల అభివృద్ధి కమిటీ (విద్య, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం మరియు సంబంధిత ఇతర విషయాలతో సహా)
  - ఉపాధి కల్పన, స్వయం సహాయక సంఘాల కార్యాచరణ కమిటీ
  - ఆర్థిక ప్రణాళిక కార్యాచరణ కమిటీ
  - పనులు. మౌలిక సదుపాయాల కార్యాచరణ కమిటీ

ధన్యవాదములు